# యథారాజా...

"తాతయ్యా!........."
" .......... "
"ఒరే! తా...త...య్యా!
" .............."
"ఒరే ..చెముడయ్యా!......"
"బాబయ్యా!"
"ఎక్కడ తగలడ్డావ్రా!"
"నేను బాబయ్యా!"
"నీముఖం!"
"అంతే బాబయ్యా!"
"ఏడిశావ్!"
"ఏడవటం నేను బాబయ్యా!"
"అబ్బ! చెప్ప లేక చస్తున్నాన్రా!"
"అదేటి బాబయ్యా!"
"నాముఖం!"
"మీ ముకానికేం బాబయ్యా!"
"నోరుమూయ్యరా!"
"చిత్తం! బాబయ్యా!"

## "రమేష్"

... ... .. ... .

"ఛీ! వెధవా! ఒక్క ముక్క కూడాలా! నా నోటికొచ్చురా!"
"మరేటి బాబయ్యా!"
"ఏ నోరు మూసుకో! తెల్సిందా!"

* * *

"ఏమిట్రా! తాతయ్యా! యిది!"
. .. . . ...
"ఏనేన్రా! ఏమిట్రా? యిది!"
.. . . . .
"వాళ్ళగాడి వేంటి! అగలుంటా!"
"అయ్యా! బాబయ్యా! కట్టె కక్క- బాబయ్యా! బి-స్తా!"
"ఏరా?"
"నాసిగం గా! నోరు మూసుకోవల చల విన్నాగుకుంటా బాబయ్యా!"
"అయితే!"
"మరి ఎలా మట్లాడ్డం బాబయ్యా!"
"ఓహో! అద్రా!"
"అంతేనండి బాబయ్యా!"
"ఏడిశావ్ గాని!. ...యిది!"
"యేడవటం నేను బాబయ్యా!"

"నోరుముయ్యవోయ్! ఇది! కాఫీయా! విషమా!"
"అదేనండి బాబయ్యా!"
"ఏమిట్రా! విషమా!"
"అయ్యో! బాబయ్యా! అంతప నే!"
"మరేమిట్రా!"
"కాఫీ బాబయ్యా!"
"ఇలాగే నేట్రా వుంటేది?"
"ప్రాంగు కాపి బాబయ్యా!"
"ఛీ! నాముఖం కాఫీ! అవతల పారబొయ్యి!"
"చిత్తం బాబయ్యా!"

* * *

"వెధవ! దొరికాడు!"
"యెవడు బాబయ్యా!"
"విన్నా పెట్టుకున్న వాడు!"
"మారాజులు అంతమాట చెలవిచ్చాకింకే బాబయ్యా!"

* * *

"తాతయ్యా!"
"బాబయ్యా!"
"ఎవరైనా వచ్చారా?"
"ఎవరు బాబయ్యా!"
"అబ్బా! ఈ సాయంత్రం ఎవరైనా నాకోసం వచ్చారా?"
"రా నేరు గాని బాబయ్యా!"
"గానేంట్రా! నీముఖం!"
"అదిగదేనండి బాబయ్యా!"
"అదేమిట్రా, కొంపదిసి!"
"అదేనండి బాబయ్యా!"

## ★ నీతి రక్షణ శాఖ ★

కొత్తగా వెలువడిన ఒక సెక్రెటివ్ విభాగాను పోలీసుశాఖ వారు నియమించారు. శ్రమపడి నవల రాసిన రచయిత ఎంతో కష్టపడి సెన్సార్ అధికారి వద్దకు వెళ్లి అన్యాయమని మొర పెట్టుకున్నాడు.

"అన్యాయమేమీ లేదు. ఇది ప్రజలను దుష్కార్యాలకు ప్రేరేపించేదిగా ఉంది. అందు చేతనే దాన్ని నిషేధించాను."

"సార్. ప్రజలను దుష్కార్యాలకు ప్రేరేపించ గలిగినంత శక్తివంతమా? అనండి నేను."

"సరే 'గలిగితే' అలియిది. ఇందులో ఒక చోట, ఇద్దరు శాసనసభ్యులు హోటల్లో కూర్చుని రెండు ప్లేట్ల ఇడ్లీలు తిన్నారని, తరువాత బిల్లు అధికారిని రాశావు. అవునా?"

"అవునండి. అందులో తప్పేముందండి. తాగింది కాఫీ గాని, మకోటీ మకోటీ.. "

"సాంతం విను. ఆ తరవాత ఒక శాసనసభ్యుడు 'బయట ఆటో రెడీగా వుంది పోదాము' అంటాడు. రెండోవాడు 'రైట్' అంటాడు. ఇద్దరూ కలిసి ఆటో ఎక్కి వెళ్ళిపోయారు అని రాశావు. అవునా?"

"అవును. తప్పేముందండి. ఉన్నది ఇద్దరే గనుక ఆటో రిక్షా ఎక్కడంలో చట్టం అతిక్రమించారనడానికి వీల్లేదే."

"మిస్టర్! నీనవల ముఖ్యంగా మంత్రివాళ్లని నేరాలకు ప్రోత్సహించేదిగా ఉంది. గౌరవనీయులైన ఇద్దరు శాసనసభ్యులు హోటల్లో తిండి తిని, బిల్లు చెల్లించకుండా వెళ్ళిపోయినట్లు రాయడం అవినీతిని ప్రోత్సహించడం కాదూ?" అని ఉరిమాడు అధికారి.

## ★ యథా రాజా... ★

"ఎవర్రా! ఆవిడొచ్చిందా ఏం! ఖర్మ?"

"మా బలే సెప్పారు బాబయ్యా! ఆవిడ గోకేనండి!"

"వచ్చి ఏమందిరా!"

"అదేటో యిస్కూలు సందాట బాబయ్యా!"

"ఒరెరె! ఏం సెప్పావురా!"

"అదేనండి బాబయ్యా!"

"ఏం చెప్పావురా బాబూ!"

"ఓసి! నేనంత తెనివి నేనోడ్నా బాబయ్యా!"

"వెధవా! చంపక చెప్పరా!"

"అదిగదేనండి! బాబయ్యా! సీటికీ మాటికీ! యెధవ! యెధవ! అంటారు బాబయ్యా!"

"అబ్బా! అనను లేరా! ఆ దెయ్యంతో ఏం చెప్పావో చెప్పు!"

"అమ్మ బాబోయ్! దెయ్యమేటి బాబయ్యా!"

"అరె! నీ! ఆవిడతోరా!"

"అమ్మయ్యా! అదా బాబయ్యా!"

"ఇప్పుడైనా చెప్పరా బాబూ! నీ పుణ్యముంటుంది."

"అదేనండి! బాబయ్యా!"

"ఏమిట్రా?"

"మీరు యింటో నేరని సెప్పమన్నారని సెప్పాను బాబయ్యా!"

"చంపేశావురా! తాతయ్యా!"

"నేదు బాబయ్యా!"

"నీ ముఖం! ఆవిడ ఏమందిరా!"

"తమరు నేచేదాకా, ఆల్లో కూకుంతానంది బాబయ్యా!"

"అయితే! హాల్లో తిష్ఠ వేసిందేమో, చూచి రారా! ఖర్మరా! బాబూ!"

* * *

"ఉన్నాది బాబయ్యా!"

"ఇంకేముందిరా! తా...త...య్యా!"

"ఆఁ!...ఆఁ!...అదేటి బాబయ్యా!"

"....................."

"బాబయ్యా!..."

"....................."

"అదేటి! బాబయ్యా! అలా అయిపోనారు బాబయ్యా!"

"....................."

"బాబయ్యోయ్!...బాబయ్యా!"

"....................."

"అయ్యా! బాబయ్యా!......మా బాబయ్యోయ్!"

* * *

"ఆవిడ ఏమయిందిరా! తాతయ్యా!"

"అమ్మయ్యా! పోతేపోనాది బాబయ్యా! మీరు నేచారు! ఆ దేముడు చలవ!"

"అబ్బా! ఆవిడ వచ్చి చూసిందిరా!"

"చూసింది బాబయ్యా!"

"ఏమన్నాదిరా!"

"డాటరు బాబయ్యను తీసుకొత్తానని యెల్లింది బాబయ్యా!"

"ఎంతపని చేశావ్రా! తాతయ్యా!"

"నే నేటి చేసాను? బాబయ్యా!"

"ఛీ! నోరు ముయ్యి!"

"చిత్తం బాబయ్యా! మూసేత్తానండి!" ★


# మెరయుచు పొంగే ఈనో కడుపులోని అస్వస్థతలను ఎనిమిది సెకెండ్లలో పోగొట్టును!



అజీర్ణము, గుండెమంట లేక కడుపు ఉబ్బరం, ఏదయినా దీనితో ఉపశమనము కలుగును।

ఒక గ్లాసెడు మెరయుచు పొంగే ఈనో ఫ్రూట్ సాల్ట్ మీరు పుచ్చుకుంటే ఎనిమిది సెకెండ్లలో మీ కడుపులోని అస్వస్థత నయమగును. మీరు పరగడుపున కొంచెము ఎక్కువ మోతాదు త్రాగితే, ఈనో సౌమ్యముగ, నిశ్చయమైన గుణము కలిగించే విరేచనముల మందుగా పనిచేయును. ఎల్లప్పుడూ ఈనో ఒక సీసా మీ యింట్లో ఉంచుకోండి.

## ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

ఆమ్ల నిరోధకమైన మెరయుచు పొంగే పానీయము

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

ఈనో
ఈ శీతోష్ణస్థితికి
నిజంగా
దివ్యమైనది




(2 సైజుల సీసాలలో అమ్మబడుచున్నది)

గ్రూప్ లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్.